Regd: 257 Estd: 1947

APTF

Recognition No: 160

# ANDHA PRADESH TEACHERS' FEDERATION VISAKHAPATNAM


| PRESIDENT: | HONOURABLE PRESIDENT | GENERAL SECRETARY: |
|---|---|---|
| A.V. Jagannadharao, | G. Simhadrappadu, | B. Venkatapathi Raju, |
| Behind Z.P. High School, | Muralinagar | Sivalayam Street, |
| Gopalapatnam | Visakhapatnam | CHODAVARAM |
| 9502381906 | 9440633901 | 9440326191 |


## పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు & నిర్వహణ – నూతన నిబంధనలు

విద్యా హక్కు చట్టం ప్రాప్తికి పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీని ఏర్పాటు చేయుటకుగాను ప్రభుత్వం తేది 19.06.2013న జి.వో.ఎమ్.ఎస్.నెం.41 ద్వారా మార్గదర్శకాలు జారీచేసింది. సదరు మార్గదర్శకాలను ఉపాధ్యాయుల అవగాహన నిమిత్తం **ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్, విశాఖజిల్లా శాఖ** ఈ సర్క్యులర్ ద్వారా అందజేస్తుంది.

**పాఠశాల యాజమాన్య కమిటీ ఏర్పాటు:** రూల్ 19 (1) :

ఎ) ప్రతీ పాఠశాలలో పాఠశాల యాజమాన్య కమిటీని ఏర్పాటుచేయాలి.

బి) గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలో ఒక యాజమాన్య కమిటీనే ఏర్పాటు చేయాలి.

సి) గ్రామంలో గల ప్రాథమిక మరియు సెకండరీ పాఠశాలల్లో ప్రాథమిక పాఠశాలకు ఒక కమిటీ, సెకండరీ పాఠశాలకు మరొక కమిటీ ఏర్పాటు చేయాలి.

డి) యాజమాన్య కమిటీని రద్దుచేయుట లేదా విలీనం చేయుటకు ప్రాథమిక పాఠశాలల్లో అయితే మండల విద్యా శాఖాధికారికి, ఇతర పాఠశాలలకు అయితే జిల్లా విద్యాశాఖాధికారికి అధికారం కలదు.

**ఎలెక్టడ్ సభ్యుల ఎంపిక విధానం**: రూల్ 19 (2) (ఎ):

1) ప్రతీ తరగతినుండి ముగ్గురు సభ్యులను తల్లిదండ్రులు లేదా సంరక్షకులు ఎన్నుకోవాలి. ముగ్గురిలో ఇద్దరు మహిళలు అయివుండాలి. ముగ్గురిలో ఒకరు అనుకూల వర్గం **(Disadvantaged Group)** నుండి, మరొకరు బలహీనవర్గాల **(Weaker Section)** నుండి ఎన్నుకోవాలి. ఒక తరగతిలో ఆరుగురు (6) కన్నా తక్కువమంది విద్యార్థులు వుంటే క్రింది లేదా పై తరగతి విద్యార్థుల తల్లిదండ్రులను కలిపి ఎన్నిక నిర్వహించాలి.

2) ఎంపికైన సభ్యులు రెండు సంవత్సరాలు పదవిలో వుంటారు. సభ్యుని యొక్క విద్యార్థి పాఠశాలను వదిలివెళ్ళినట్లయితే ఆ సభ్యుడు పదవిని కోల్పోతాడు.

3) పాఠశాల యొక్క ప్రారంభ తరగతిలో ( 1 లేదా 6వ తరగతి) చేరిన విద్యార్థుల తల్లిదండ్రులు/సంరక్షకులు పాతసభ్యుల స్థానంలో క్రొత్త సభ్యులను ఎంపిక చేసుకోవాలి.

**ఎక్స్-అఫీషియో సభ్యుల ఎంపిక విధానం** : రూల్ 19 (2)(బి):

1) పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెంబర్ కన్వీనర్.

2) ఒక అధనపు ఉపాధ్యాయుడిని మండల విద్యాశాఖాధికారి నామినేట్ చేయాలి. ప్రధానోపాధ్యాయుడు పురుషుడు అయితే మహిళా ఉపాధ్యాయురాలిని, ప్రధానోపాధ్యాయుడు మహిళ అయితే పురుష ఉపాధ్యాయుడ్ని నామినేట్ చేయాలి.

3) సంబంధిత కార్పొరేటర్ / కౌన్సిలర్ / వార్డు మెంబరు

4) అంగన్‌వాడీ వర్కర్

5) మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ / ఎ.ఎన్.ఎమ్.,

6) గ్రామ/వార్డు మహిళా సమాఖ్య అధ్యక్షురాలు.

**కో-ఆప్టెటడ్ సభ్యుల ఎంపిక విధానం** : రూల్ 19 (2) (సి):

1) పాఠశాల అభివృద్ధికి తోడ్పడే ఇద్దరు సభ్యులను ఎలెక్టడ్ సభ్యులు కో–ఆప్ట్ చేయాలి. విద్యావేత్తలు, ఫిలాన్త్రోపిస్ట్, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, పూర్వ విద్యార్థులు లేదా పాఠశాల అభివృద్ధికి తోడ్పడేవారి నుండి కో–ఆప్ట్ చేసుకోవాలి.

**లోకల్ అథారిటీ చైర్‌పర్సన్** : రూల్ 19 (2) (డి)

పాఠశాల ఆవాస ప్రాంతానికి చెందిన సర్పంచ్ / మున్సిపల్ చైర్‌పర్సన్ / మేయర్ వారి ఇష్టప్రకారం పాఠశాల యాజమాన్య కమిటీ సమావేశానికి హాజరుకావచ్చు.

APTF

**చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎంపిక విధానం :** రూల్ 19 (3):

పాఠశాల యాజమాన్య కమిటీ ఎలెక్టడ్ సభ్యుల నుండి ఒకరిని చైర్‌పర్సన్‌గాను, మరొకరిని వైస్-చైర్‌పర్సన్‌గాను ఎంపిక చేసుకోవాలి. ఇరువురిలో ఒకరిని అననుకూల వర్గానికి లేదా బలహీనవర్గాలకి చెందిన వారిని ఎంపికచేయాలి. ఇద్దరిలో ఒకరిని మహిళను తప్పక ఎంపిక చేసుకోవాలి.

**సర్వసభ్య సమావేశ నిర్వహణ:** రూల్ 19 (4):

ఎ) ప్రధానోపాధ్యాయులు అడ్మిషన్లు జరిగిన నెలలోపు విద్యార్థుల తల్లిదండ్రులు/సంరక్షకులతో సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటుచేయాలి.

బి) పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు అందరూ మరియు యాజమాన్య కమిటీ సభ్యులు. తల్లిదండ్రులు / సంరక్షకులు ఆ సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలి.

ఇ) ప్రారంభ తరగతి (1 లేదా 6 వతరగతి)కి ముగ్గురు నూతన సభ్యులను ఈ సమావేశంలో ఎంపిక చేసుకోవాలి.

ఎఫ్) సర్వసభ్య సమావేశానికి తల్లిదండ్రులు ఇరువురూ హాజరుకావచ్చును. కానీ ఎన్నికల్లో ఓటువేయుటకు ఒకరికి మాత్రమే అవకాశం కలదు.

జి) వేర్వేరు తరగతుల్లో విద్యార్థులను కలిగివున్న తల్లిదండ్రులు/సంరక్షకులు ఆయా తరగతి సభ్యులకు జరుగు ఎన్నికల ప్రక్రియలో పాల్గొనవచ్చు.

ఐ) ఎన్నికల నిర్వహణకు తల్లిదండ్రులు/సంరక్షకులు కనీసం 50శాతం హాజరుకావాలి.

జె) చేతులు ఎత్తడం ద్వారాగాని, నోటితో చెప్పడం ద్వారాగాని సభ్యులను ఎన్నుకోవచ్చు. ప్రత్యేక పరిస్థితుల్లో రహస్య బేలెట్ ప్రక్రియ ద్వారా ఎన్నిక నిర్వహించవచ్చు.

**యాజమాన్య కమిటీ సమావేశాల నిర్వహణ:** రూల్ 19 (5)

ఎ) కమిటీ రెండునెలలకు ఒకసారి సమావేశం కావాలి. పాఠశాలల ప్రారంభంలో ఒకసారి, చివరలో ఒకసారి తప్పక సమావేశం కావాలి.

బి) కమిటీలో ఏ సభ్యుడైనా ప్రత్యేక అజెండాతో సమావేశం ఏర్పాటు చేయమని కోరితే చైర్‌పర్సన్‌ను సంప్రదించి ప్రధానోపాధ్యాయుడు ఏర్పాటు చేయవచ్చు.

సి) మధ్యాహ్న భోజన కమిటీ, విద్యాసంబంధ విషయాల సమీక్ష కమిటీ, నిధుల వినియోగ కమిటీ, సోషల్ ఆడిట్ కమిటీల వంటి అనుబంధ కమిటీలు పాఠశాల యాజమాన్య కమిటీ ఏర్పాటుచేయాలి.

డి) యాజమాన్య కమిటీ మరియు అనుబంధకమిటీల సమావేశ మినిట్స్‌ను రికార్డునందు నమోదుచేసి, అందరు సభ్యులు చదువుకొనుటకుగాను అందుబాటులో వుంచాలి.

**బ్యాంక్ అకౌంట్ నిర్వహణ :** రూల్ 19 (7)

పాఠశాల యాజమాన్య కమిటీ పేరుపై వున్న బ్యాంక్ అకౌంట్‌నందు పాఠశాలకు వచ్చు సొమ్మును జమచేయాలి. చైర్‌పర్సన్‌కు మరియు కన్వీనర్ (ప్రధానోపాధ్యాయుడు) పేర్లపై జాయింట్ అకౌంట్‌ను నిర్వహించాలి.

**యాజమాన్య కమిటీ బాధ్యతలు:** రూల్ 19 (6)

ఎ) విద్యార్థులు నేర్చుకున్న అంశాలను పరిశీలించాలి. విద్యార్థుల మరియు ఉపాధ్యాయుల హాజరును పరిశీలించాలి. ఏమైనా తేడాలు గమనించినట్లయిన వాటికి పరిష్కారాన్ని సూచించాలి.

బి) గ్రామంలో గల బడివయస్సు బాలబాలికలను పాఠశాలలో చేర్పించాలి, మరియు వారు బడిలోనే కొనసాగేటట్టు తగు చర్యలు తీసుకోవాలి.

సి) 6-14 సంవత్సరాల వయస్సు గలిగిన డిసేబుల్డ్ మరియు వలస వెళ్లిన కుటుంబాల బాలబాలికలను మరియు బడిమానివేసిన విద్యార్థులను పాఠశాలలో చేర్పించాలి.

డి) పాఠశాల సిబ్బంది హాజరును, బోధనను సమీక్షించాలి.

ఇ) మధ్యాహ్నభోజనాన్ని పర్యవేక్షించాలి.

ఎఫ్) పాఠశాల జమాఖర్చుల జాబితాను తయారుచేయాలి.

పైన తెలిపిన వివరాలు పాఠశాల యాజమాన్య కమిటీల ఏర్పాటుకు మరియు నిర్వహణకు ఉపాధ్యాయులకు ఉపయోగపడగలవని **ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్** పక్షాన ఆశిస్తున్నాం. ఈ సర్క్యులర్‌లో కొన్ని ముఖ్యమైన సబ్‌రూల్స్‌ను మాత్రమే పొందుపరచడం జరిగింది. యాజమాన్య కమిటీల ఏర్పాటుకు చెందిన ప్రభుత్వ ఉత్తర్వులు కావలసినవారు క్రింది తెలిపిన వెబ్ సైట్‌నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

### కొన్ని పదాలకు విద్యాహక్కు చట్టం ప్రకారం అర్థం

**Disadvantaged Group:** Child belonging to socially disadvantaged group means, a child belonging to the schedule caste, schedule tribe, orphans, Migrant and Street children, Children With Special Needs and HIV affected/infected children.

**Weaker Section:** A child belonging to Weaker Sections means a child belonging to BC, Minorities and includes OCs whose parents' income does not exceed Rs. 60,000/- Per annum.

**Parent:** parent means either the natural or step or adoptive father or mother of a child.

**Guardian:** guardian in relation to a child, means a person having the care and custody of that child and includes a natural guardian or guardian appointed or declared by a court or a statute.

**Website :** www.aptfvizag.yolasite.com

**email** : aptfvsp@gmail.com

APTF